గులాబీ రెపరెపలు

- ముందస్తుగా బీఆర్ఎస్ ఆవిర్భావ సంబరాలు
- నేటి రజతోత్సవానికి నాయకుల పిలుపు



ఆమనగల్లు: జెండా ఆవిష్కరించిన గులాబీ శ్రేణులు



కడ్తాల్: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు/ కడ్తాల్: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దండులా కదలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరమేశ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో గులాబీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండలం, పరిధి గ్రామాల్లో వాల్ రైటింగ్, గోడ పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశామన్నారు. గ్రామాల్లో పార్టీ జెండాల ఆవిష్కరణకు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గులాబీ జెండాల ఆవిష్కరణ, ర్యాలీ అనంతరం వరంగల్ సభకు వెళ్లనున్నామని చెప్పారు. సభకు ప్రతి గ్రామం నుంచి తరలివచ్చి, జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ వీరయ్య, నాయకులు కృష్ణయ్య, భూనాథ్, కోట్యా, రామకృష్ణ, రమేశ్, శ్రీను తదితరులు ఉన్నారు.

ఆమనగల్లులో..

బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో ఆమనగల్లు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆ పార్టీ శ్రేణులు గులాబీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, దోనాదుల కుమార్, సుభాష్, శ్రీనునాయక్, చలిచీమల సతీష్, శివకుమార్, సైదులు, రంజిత్, రమేశ్, ప్రసాద్, వెంకటేశ్, గణేశ్, యాదయ్య, మహేశ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపాల్ అనిత

ఇబ్రహీంపట్నం: విద్య, విజ్ఞానం, ఉపాధి, ఉద్యోగమే లక్ష్యంగా బోధన చేస్తున్నామని ఇబ్రహీంపట్నం శ్రీ విద్యాంజలి కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. ఉన్నతమైన ఆశయాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



కార్మికుడి కుటుంబానికి నగదు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: అభాగ్యులకు అండగా బూడిద రాంరెడ్డి ఫౌండేషన్ ఉంటుందని మాజీ ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు బుట్టి గోవర్ధన్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాంరెడ్డి.. తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా రూ.10 వేల నగదు, క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, వెంకటేశ్, చంద్రశేఖర్, నర్సింహ, మహేందర్, శ్రీరామ్ యాదవ్, మల్లేశ్, జంగారెడ్డి, శ్రీనివాస్, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

కడ్తాల్: మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో శనివారం అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కమిటీ సభ్యులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇళ్ల జాబితాలో ఉన్న అర్హుల ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, కార్యదర్శి జగదీశ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు గంట నరేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీశైలం, నర్సిరెడ్డి, వెంకటయ్య, నర్సింహ, నాయకులు మల్లేశ్, సురేందర్‌రెడ్డి, నర్సింహ, మనీశ్‌రెడ్డి, ఆనంద్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించండి



చెన్నంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చేరిన చిన్నారులు

ఆమనగల్లు: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక కోరారు. ఆమనగల్లు మండలం చెన్నంపల్లి గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో 'ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్న పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పిస్తే, వారికి విద్యతో పాటు పోషకాహారం అందిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్ రాములమ్మ, ఆయ చెన్నమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య

- ముష్కరులను అంతమొందించాలి
- కాంగ్రెస్ నాయకుల డిమాండ్



ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: జమ్ముకశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యని, అమాయకులను పొట్టన పెట్టుకున్న ముష్కరులను అంతమొందించాలని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. దాడులకు నిరసనగా.. శనివారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ కూడలిలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. మృతులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పహల్గాం దాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందని ఆరోపించారు. ఆ దేశ మద్దతుతోనే దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. ఉగ్ర స్థలను, ఉగ్రవాదులను ఏరివేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు బలరాం, ఖాదర్, మైసయ్య, కృష్ణనాయక్, మహేశ్, శంకర్, లక్ష్మణ్, జంగయ్య, కొప్పు విజేందర్ పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మంచాల: మహనీయులను ఆదర్శంగా తీసుకొని, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించే మహాత్మ బసవేశ్వర జయంతి కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల, మతాలను గౌరవిస్తుందని చెప్పారు. సంఘం మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.భిక్షపతి, మండల అధ్యక్షుడు శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి హరీశ్, నాయకులు రాజప్ప, నాగభూషణ్, పరమేష్, పెంటప్ప, చంద్రశేఖర్, శివకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగం గౌడ్ పాల్గొన్నారు.

కౌలు బకాయి చెల్లిస్తేనే రెన్యూవల్

ఓంకారేశ్వరాలయ ఈఓ శ్రీనివాస్‌రావు



ఈఓకు వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతులు

యాచారం: నందివనపర్తి ఓంకారేశ్వర ఆలయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు.. కౌలు బకాయి చెల్లిస్తేనే రెన్యూవల్ చేస్తామని, లేని పక్షంలో నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామని ఆలయ ఈఓ బత్తిన శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. కౌలు వసూలు నేపథ్యంలో శనివారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి ఈఓ శ్రీనువాస్‌రావు, ప్రవీణ్‌కుమార్‌లు, ఆలయ ధర్మకర్త వెంకట శివకుమార్‌లు ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా నస్దిక్‌సింగారం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు రూ.5 వేలు బకాయి చెల్లించారు. కౌలు చెల్లించాలని ముందుగా అధికారులు ఆయా గ్రామాల్లోని రైతులకు సమాచారం ఇచ్చినా.. స్పందన రాలేదు. దీంతో ఈఓ మాట్లాడుతూ.. కౌలు తప్పనిసరిగా చెల్లించాలని, బకాయి చెల్లించేందుకు మరో రెండు రోజుల గడువుందని పేర్కొన్నారు.

బకాయి చెల్లించలేం..

బకాయి చెల్లించలేమని, ఏళ్లుగా ఆలయ భూముల్లో సాగు చేసుకుంటున్నామని, హక్కులు కల్పించి పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని కౌలు రైతులు అధికారులను కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో ఈఓకు వినతిపత్రం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కడ్తాల్: సీఎం సహాయనిధి నిరు పేదలకు వరమని సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధి మక్తమాధారం గ్రామానికి చెందిన ఆరీఫ్‌కు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.42 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆయన శనివారం బాధితుడికి సహాయనిధి చెక్కు అందజేశారు.

హౌస్‌ను పునర్నిర్మించాలి



కూల్చిన హౌస్‌లను పరిశీలిస్తున్న సంఘం నేతలు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం చెరువు కట్ట కింద ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో కూల్చివేసిన హౌస్‌లను(ట్యాంకులు) పునర్నిర్మించాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శనివారం పంప్‌హౌస్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మత్స్యశాఖ అధికారులు, సంఘాలకు సమాచారం ఇవ్వకుండా జిల్లాలో ఉన్న ఒకే ఒక చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలోని 9 ట్యాంకులు, చెట్లను నేల మట్టం చేశారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో 85 మత్స్యకార సొసైటీలు ఉన్నాయని, వీరికి చేప పిల్లలను(సీడ్స్) ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, జంగయ్య, వీరేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకమవ్వండి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు: ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలందరూ ఏకం కావాలని పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో రాజ్యాంగ మనుగడకు ముప్పు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆమనగల్లు మండలం చింతలపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేకతను వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఆమనగల్లు అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీసెల్ నాయకుడు మల్లెపల్లి జగన్, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం, నాయకులు శంకర్, మానయ్య, షాబుద్దీన్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, కృష్ణ, ఖాదర్, జంగయ్య, బాల్‌రెడ్డి, సుదర్శన్, యాదయ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి



ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

యాచారం: భక్తిభావం ఉన్న చోట ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని బీజేపీ నేత చికోటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. యాచారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రాస్వామి దేవాలయంలో శనివారం ఆయన.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చికోటి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు బాషా చికోటిని, ఆయన కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు రమేష్, నారిమల్ల రమేష్, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, శ్రీనువాస్‌గుప్తా, పల్లపు నరేష్, శ్రీనాథ్, నాగరాజు, కుంచారాపు సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.







